PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 81 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు శనివారం 27 జూన్ 2026 వెల -3 పేజీలు -8

## తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు.. ఉత్తర్వులు జారీ



ఈ నెల 30తో ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం పూర్తి

1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు

ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు

జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ

# పంచాయతీరాజ్ శాఖలో ప్రమోషన్ల పండగ..



## కీలక ఆదేశాలు జారీ చేసిన పవన్




పంచాయతీ రాజ్‌శాఖలో మరోసారి ప్రమోషన్లు

42 మంది ఎంపీడీవోలకు డీడీవోలుగా పదోన్నతులు

కూటమి ప్రభుత్వం వచ్చాక 10 వేల మందికి ప్రమోషన్లు

వర్షాకాలంపై అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం

2

## ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు అంకురార్పణ..

## ఈసారి 69 అడుగుల రూపం!

పంచముఖ సంకటహార గణపతిగా దర్శనమివ్వనున్న వినాయకుడు




2

ఇరువైపులా సోమనాథ్, కాళికామాత రూపాలు

పర్యావరణ హితంగా మట్టితో భారీ విగ్రహం నిర్మాణం

నిర్మాణ పనుల్లో 100 మందికిపైగా కళాకారులు

## తుంగభద్ర జలాలు: రేవంత్ సర్కార్‌పై రాంచందర్ రావు ఫైర్

తుంగభద్ర నీటి వాటాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలన్న బీజేపీ

తెలంగాణకు రావాల్సిన నీటిలో భారీగా కోత పడుతోందన్న రామచందర్ రావు

సర్ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యల మీద విమర్శ

తెలంగాణ

తుంగభద్ర ప్రాజెక్టు నుంచి తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతనివ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిగిన



2

## అధ్యాపక పోస్టుల భర్తీ వేగవంతం చేయండి: అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

నిరుద్యోగుల కోసం జూలైలో 'నైపుణ్యం' పోర్టల్ ఆవిష్కరణ

అన్ని ప్రభుత్వ ఐటీఐలలో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు

ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు

ఓంక్యాప్ ద్వారా వచ్చే నెలలో 146 మందికి విదేశీ ఉద్యోగాలు

అమరావతి

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల అధికారులతో

2



## మార్కాపురం జిల్లాకు సీఎం చంద్రబాబు..

శనివారం మార్కాపురం జిల్లాలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు

వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనుల క్షేత్రస్థాయి పరిశీలన

ప్రాజెక్ట్ నిర్వాసితులకు పరిహారం చెక్కుల పంపిణీ, వారితో సమావేశం

గిద్దలూరులో సంజీవిని ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

సీఎం పర్యటన సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

మార్కాపురం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం (జూన్ 2) మార్కాపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కీలకమైన వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించడంతో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.




వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం 9:55 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరనున్న సీఎం చంద్రబాబు, 10:45 గంటలకు మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె గ్రామానికి చేరుకుంటారు. అక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులతో కొద్దిసేపు సమావేశమైన అనంతరం, ఉదయం 11 గంటలకు వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. పనుల పురోగతి, నాణ్యతపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆయన పరిహారం చెక్కులను పంపిణీ చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:20 వరకు నిర్వాసితులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకుంటారు.

2

## వెనెజువెలాకు భారత్ భారీ సాయం.. 'ఆపరేషన్ అమిస్తాద్' ప్రారంభం

ఐఏఎఫ్‌కు చెందిన రెండు సీ-17 విమానాల్లో వైద్య సామగ్రి

భీష్మ క్యూబ్‌లు, మందులు, 35 టన్నుల సహాయ సామగ్రి

బయలుదేరిన 41 మంది వైద్య బృందం

235కు చేరిన మృతుల సంఖ్య

వేలాది మంది గల్లంతు

వెనెజువెలాకు అండగా ఉంటామని భారత్ హామీ

వెనెజువెలా

వరుస భూకంపాలతో తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాకు భారత్ అండగా నిలిచింది. బాధితులకు అత్యవసర సాయం అందించేందుకు 'ఆపరేషన్ అమిస్తాద్' (స్పానిష్‌లో అమిస్తాద్ అంటే స్నేహం) పేరుతో ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ మేరకు భారత వైమానిక దళానికి

2



# పంచాయతీరాజ్ శాఖలో ప్రమోషన్ల పండగ..

మంగళగిరి
ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆ శాఖ అధికారులకు మరో తీపికబురు అందించారు. తాజాగా 42 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు (ఎంపీడీవోలు), డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా (డీడీవోలు) పదోన్నతులు కల్పించే ప్రక్రియకు పచ్చజెండా ఊపారు. ఇందుకు సంబంధించిన సీనియారిటీ జాబితాను డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ఆమోదించింది. దీంతో త్వరలోనే వీరందరూ ఉన్నత హోదాలో బాధ్యతలు చేపట్టనున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పదోన్నతుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోంది. ఇప్పటికే సుమారు 10 వేల మందికి పైగా సిబ్బందికి ప్రమోషన్లు కల్పించారు. గత పదేళ్లలో ఇంత భారీ సంఖ్యలో ఈ శాఖలో పదోన్నతులు ఇవ్వడం ఇదే ప్రథమమని అధికారులు చెబుతున్నారు.

వర్షాకాలంపై కీలక సమీక్ష.. పవన్ కీలక ఆదేశాలు

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, కమిషనర్ కృష్ణ తేజతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

“వర్షాకాలంలో నిలిచి ఉన్న నీటితో దోమలు పెరిగి, పైపులైన్ల లీకేజీల వల్ల తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది. ప్రతి గ్రామ పంచాయతీ ప్రజారోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలి. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి. అన్ని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు అందుబాటులో ఉంచి, అవసరమైన చోట తక్షణం వినియోగించాలి“ అని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

## ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు అంకురార్పణ..
## ఈసారి 69 అడుగుల రూపం!

ఖైరతాబాద్
ఖైరతాబాద్ మహాగణపతి నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. నిర్జల ఏకాదశిని పురస్కరించుకుని గురువారం ఉదయం గణేశ్ మండపం వద్ద శాస్త్రోక్తంగా కర్ర పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంతో విగ్రహ నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. 72వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ ఉత్సవాల సందర్భంగా.. ఈ ఏడాది ఏర్పాటు చేయనున్న విగ్రహ నమూనా పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

ఈ సంవత్సరం ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ స్వామివారు ‘శ్రీ పంచముఖ సంకటహర మహాగణపతి’ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. పూర్తి పర్యావరణహితంగా మట్టితో 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఈ భారీ విగ్రహాన్ని తీర్చిదిద్దనున్నారు. ఐదు పడగల ఆదిశేషుని నీడలో, ఎనిమిది చేతులతో పద్మాసనంపై ఆసీనుడై ఉండేలా విగ్రహాన్ని రూపొందిస్తారు. స్వామివారి ఐదు ముఖాలు పంచభూతాలకు ప్రతీకగా నిలవనున్నాయి.

ఈసారి విగ్రహానికి ఇరువైపులా ప్రత్యేక ఆకర్షణలు ఏర్పాటు చేస్తున్నారు. కుడివైపు 20 అడుగుల ఎత్తులో ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన సోమనాథ్ జ్యోతిర్లింగం నమూనా, ఎడమవైపు అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కాళికామాత రూపం కొలువుదీరనున్నాయి.

సెప్టెంబర్ 14న వినాయక చవితి ఉండటంతో వచ్చే 82 రోజుల్లో విగ్రహ నిర్మాణం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రముఖ శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ పర్యవేక్షణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా కళాకారులు ఈ పనుల్లో పాల్గొంటారు. 1954లో అడుగు ఎత్తుతో ప్రారంభమైన ఖైరతాబాద్ గణపతి ప్రస్థానం ఈ స్థాయికి చేరడం విశేషమని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## వెనెజువెలాకు భారత్ భారీ సాయం..
## ‘ఆపరేషన్ అమిస్తాద్’ ప్రారంభం

చెందిన రెండు సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానాల్లో వైద్య బృందం, భీష్మ క్యూబ్‌లు, మందులు, ఇతర సహాయ సామగ్రిని పంపింది.

ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. వెనెజువెలా ప్రజలకు ఈ క్లిష్ట సమయంలో భారత్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సహాయక బృందంలో 60 పారా ఫీల్డ్ హాస్పిటల్‌కు చెందిన 41 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది వైద్యులు ఉన్నారు. అత్యవసర వైద్యం, శస్త్రచికిత్సలు, ఇతర ఆరోగ్య సేవలు అందించేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. విదేశాంగ శాఖ అందించిన సుమారు ఆరు టన్నుల వైద్య సామగ్రి కూడా వెంట తీసుకెళ్లారు. అలాగే ఆరోగ్య మైత్రి ప్రాజెక్టు కింద రూపొందించిన రెండు భీష్మ క్యూబ్‌లను కూడా పంపించారు. ఇవి విపత్తుల సమయంలో తాత్కాలిక ఆసుపత్రులుగా ఉపయోగపడే ఆధునిక వైద్య యూనిట్లు. వెనెజువెలాలో బుధవారం నిమిషం వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో ఇప్పటివరకు 235 మంది మృతి చెందారు. 1,500 మందికిపైగా గాయపడ్డారు. వేలాది మంది ఇంకా గల్లంతైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. రాజధాని కరాకస్, లా గువైరా ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రెజిల్, మెక్సికో, అర్జెంటీనా తదితర దేశాలు కూడా సాయాన్ని ప్రకటించాయి.

## మార్కాపురం జిల్లాకు
## సీఎం చంద్రబాబు..

ఆ తర్వాత మధ్యాహ్నం 12:55 గంటలకు గిద్దలూరు నియోజకవర్గంలోని కిష్టంశెట్టిపల్లె గ్రామానికి చేరుకుంటారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన సంజీవని ఆసుపత్రిని ప్రారంభించి, వైద్యులు, సిబ్బందితో సమావేశమవుతారు.

ఆసుపత్రి ప్రారంభోత్సవం అనంతరం జరిగే బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారు. ఆ తర్వాత స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ‘గార్డెన్ మీటింగ్’లో పాల్గొని అభివృద్ధి అంశాలపై చర్చిస్తారు. సాయంత్రం 5:15 గంటలకు అక్కడి నుంచి హెలికాప్టర్‌లో గుంటూరుకు తిరుగుపయనమవుతారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా
## సంజయ్ జాజు.. ఉత్తర్వులు జారీ

తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవలే కేంద్ర సిబ్బంది, శిక్షణా వ్యవహారాల శాఖ ఆయన్ను పేరెంట్ కేడర్‌కు బదిలీ చేసింది. మూడు రోజుల క్రితం ఆయన కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కే. రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో సంజయ్ జాజును రాష్ట్ర తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## అధ్యాపక పోస్టుల భర్తీ వేగవంతం చేయండి:
## అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టులకు గాను ఇప్పటివరకు 1,89,316 దరఖాస్తులు వచ్చాయని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును డేటా ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. విశ్వవిద్యాలయాన్ని యూనిట్‌గా తీసుకుని నియామకాలు చేపడుతున్నందున, ఎంపిక కమిటీలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా ఈ నియామక ప్రక్రియను ముగించాలని ఆదేశించారు. స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటుకు సంబంధించి పరిశ్రమలతో తప్పనిసరిగా ఒప్పందాలు ఉండాలని, దీని కోసం రూపొందించే చట్టం దేశానికే ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువత కోసం రూపొందించిన ‘నైపుణ్యం’ పోర్టల్‌ను వచ్చే నెలలో ఆవిష్కరించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. దీని ద్వారా నమోదైన ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్ స్కిల్ కార్డు జారీ చేస్తామని వెల్లడించారు. పీఎం సేతు పథకం కింద మంజూరైన క్లస్టర్లలో ఐటీఐలను బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని ప్రభుత్వ ఐటీఐలలో ఏఐ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కార్పొరేషన్ (ఓంక్యాప్) ఆధ్వర్యంలో వచ్చే నెలలో 146 మందికి విదేశీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,30,422 మందికి ఉద్యోగాలు లభించాయని, ఇకపై ప్రతి త్రైమాసికానికి నియోజకవర్గ కేంద్రాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్త, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొండెక్కిన కోడిగుడ్డు..
## రూ.10కి చేరే అవకాశం

తెలంగాణలో భారీగా పెరిగిన కోడిగుడ్డు ధరలు
రిటైల్ మార్కెట్లో రూ.8కి చేరిన గుడ్డు ధర
తీవ్రమైన వేసవికి ఉత్పత్తి తగ్గడమే ప్రధాన కారణం
దాణా, మందుల ఖర్చులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు కారణం
ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకాలపై తీవ్ర ప్రభావం

తెలంగాణ



తెలంగాణలో సామాన్యుడి వంటగది బడ్జెట్‌పై అదనపు భారం పడింది. గత మూడు నెలలుగా నిరంతరంగా పెరుగుతున్న కోడిగుడ్డు ధరలు ప్రస్తుతం రికార్డు స్థాయికి చేరుకున్నాయి. రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ. 8 పలుకుతుండగా, సమీప భవిష్యత్తులో ఇది రూ. 10కి చేరే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల సామాన్య ప్రజలతో పాటు ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకం అమలుపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది.

నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్ఈసీసీ) గణాంకాల ప్రకారం, హైదరాబాద్‌లో జూన్ 20-26 మధ్య హోల్‌సేల్ ధర రూ. 6.35గా నమోదైంది. ఈ నెల ప్రారంభంలో రూ. 5.55గా ఉన్న ధర క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఫలితంగా రిటైల్ వ్యాపారులు ప్రాంతాన్ని బట్టి రూ. 6.80 నుంచి రూ. 8 వరకు విక్రయిస్తున్నారు. ఈ ఏడాది వేసవి తీవ్రతకు రాష్ట్రంలోని పౌల్ట్రీ ఫారాల్లో సుమారు 10 శాతం మేర కోళ్లు మృతి చెందడంతో ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. దీనికి తోడు కోళ్ల దాణా, మందుల ఖర్చులు పెరగడం కూడా సరఫరాపై ప్రతికూల ప్రభావం చూపింది.

ప్రస్తుతం ఒక్కో గుడ్డు ఉత్పత్తికి రైతుకు రూ. 7 వరకు ఖర్చవుతుండగా, ఫాం గేట్ వద్ద మాత్రం రూ. 6 మాత్రమే లభిస్తోందని జాతీయ ఉత్తర తెలంగాణ గుడ్ల సమన్వయ కమిటీ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. గతంలో పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఎదురైన నష్టాలను ప్రస్తుత ధరల పెరుగుదల కొంతమేర భర్తీ చేస్తోందని ఆయన వివరించారు.

మరోవైపు, తాము రూ. 6.50 చొప్పున కొనుగోలు చేసి, రవాణా తదితర ఖర్చులు పోను నామమాత్రపు లాభంతో రూ. 7కి అమ్ముతున్నామని చిల్లర వర్తకులు చెబుతున్నారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 4 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతుండగా, అందులో సగం స్థానికంగా వినియోగమవుతున్నాయి.

ప్రస్తుత ధరల పెరుగుదల ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథక సరఫరాదారులపై కూడా తీవ్ర ఒత్తిడి పెంచుతోంది. వర్షాకాలం ప్రారంభమైతే పరిస్థితులు మెరుగుపడి ఉత్పత్తి పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, అదే సమయంలో డిమాండ్ కూడా అధికమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సమీప భవిష్యత్తులో ధరలు స్థిరంగా కొనసాగవచ్చు లేదా మరింత పెరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను: కృతి సనన్



'కాక్‌టెయిల్–2'తో భారీ హిట్ కొట్టిన కృతి సనన్ తన తొలి ఫొటో షూట్, ర్యాంప్ వాక్ రెండూ ఫ్లాప్ అయ్యాయని వెల్లడి

టాలెంట్ లేకపోయినా కొందరు ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కారణంగా అవకాశాలు పొందుతున్నారని విమర్శ

కృతి సనన్ ఇటీవల 'కాక్‌టెయిల్–2'తో బాలీవుడ్‌లో భారీ హిట్ సాధించింది. ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమ నుంచి బంపర్ ఆఫర్ అందుకుంది. విజయ్ దేవరకొండ, శౌర్యువ్‌తో కలిసి పాన్ ఇండియా స్థాయి చిత్రంలో కీలక పాత్రలో నటించనుందనే వార్త హల్‌చల్ చేస్తోంది. మరోవైపు, ఓ ఇంటర్వ్యూలో కృతి తన 12 ఏళ్ల సినిమా ప్రయాణం గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యింది.

"ప్రారంభంలో చాలా కష్టాలు పడ్డాను. మోడలింగ్ రోజుల్లో నా మొదటి ఫొటో షూట్, మొదటి ర్యాంప్ వాక్ రెండూ పూర్తిగా ఫ్లాప్ అయ్యాయి. ఇంటికి వెళ్లి ఏడ్చాను. కానీ ఆపకుండా మళ్లీ ఆడిషన్లు చేశాను. ఆ పట్టుదలే నన్ను ఇక్కడి వరకు తీసుకొచ్చింది" అని గుర్తు చేసుకుంది.

# రాజస్థాన్లో వృద్ధుడి ఎదుట డెస్క్‌పై కాళ్లు పెట్టిన మహిళా కానిస్టేబుల్; సస్పెండ్ చేసిన అధికారులు



రాజస్థాన్

రాజస్థాన్లో ఓ వృద్ధుడు ఫిర్యాదు చేసేందుకు వేచి ఉండగా, మహిళా కానిస్టేబుల్ తన డెస్క్పై రెండు కాళ్లు పెట్టుకుని నిర్లక్ష్యంగా కూర్చున్న ఫొటో వైరల్ కావడంతో ఆమెను సస్పెండ్ చేశారు. దుంగార్పూర్ జిల్లాలోని బిచ్చివార పోలీస్ స్టేషన్లో ఇది జరిగింది. ఈ ఘటనపై తీవ్ర విమర్శలు రావడంతో, ఆమెపై క్రమశిక్షణా చర్యలు కూడా ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు..

# బస్సులో రద్దీ ఎక్కువగా ఉందా..? ఒంటిమీద ఉన్న నగలు జాగ్రత్త..!

**ఎముఠాగా ఏర్పడి బంగారు గొలుసు దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్..!**

**రెండున్నర తులాల బంగారు గొలుసు రికవరీ..!**



చాదర్‌ఘాట్

ఎబస్సులో ప్రయాణికుడి మెడలో నుండి బంగారు గొలుసు దొంగిలించిన కేసులో చాదర్‌ఘాట్ పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి, ఒక పాత నేరస్థుడిని అరెస్ట్ చేశారు..!

నిందితుడి నుండి రెండున్నర తులాల బరువు గల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు..!

ఎకేసు వివరాలు:

ఈ నెల 23.06.2026 నాడు ఫిర్యాదుదారుడైన శ్రీ గట్టు సీతారామారావు (61 సంవత్సరాలు) లాలాజార్ ఎక్స్ రోడ్ బస్ స్టాప్ వద్ద ఝాౌఒజ రూట్ నెంబర్ 72జీ బస్సు ఎక్కారు. బస్సులో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని, కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఫుట్‌బోర్డ్ సమీపంలో ఆయన చుట్టూ గుంపుగా చేరి తోసేశారు. ఆ గందరగోళాన్ని అనుకూలంగా మార్చుకుని, నిందితులలో ఒకరు సీతారామారావు మెడలో ఉన్న సుమారు 2.5 తులాల బంగారు గొలుసును తెంపుకుని పారిపోయారు. బాధితుడు యశోద హాస్పిటల్ వద్దకు చేరుకున్నాక గొలుసు పోయినట్లు గమనించి, చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 305(ఎ) కింద క్రైమ్ నెంబర్ 250/2026 గా కేసు నమోదు చేశారు.

ఎదర్యాప్తు మరియు నిందితుడి అరెస్ట్:

దర్యాప్తులో భాగంగా ఘటనా స్థలం పరిసరాల్లోని సీసీటీవీ (జజుఎ) ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. పాత ఆస్తిపాస్తుల నేరస్థుడైన హబీబ్‌నగర్ మల్లేపల్లి, మంగర్‌బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ కంబ్లే రతన్ అలియాస్ రతన్ బాదల్‌గా నిందితుడిని గుర్తించారు.

ఎనమ్మదగిన సమాచారం మేరకు, 26.06.2026 ఉదయం పూట మల్లేపల్లిలోని మంగర్‌బస్తీ సమీపంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతనిని తనిఖీ చేయగా దొంగిలించబడిన లాకెట్‌తో కూడిన 2.5 తులాల బంగారు గొలుసు లభించింది, దానిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు తన అనుచరులైన ఞా2) సల్మాన్, ఞా3) ఇస్మాయిల్, ఞా4) ఇబ్రహీంలతో కలిసి ఈ నేరానికి పాల్పడినట్లు అంగీకరించాడు. ప్రస్తుతం మిగతా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు.

ఎఅరెస్ట్ అయిన నిందితుడి వివరాలు:

ఞా1) కంబ్లే రతన్ అలియాస్ రతన్ బాదల్ (వయస్సు: 42 సంవత్సరాలు), వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: అఫ్జల్ సాగర్, మల్లేపల్లి, హైదరాబాద్.

ఎపరారీలో ఉన్న నిందితులు:

ఞా2) సల్మాన్, ఞా3) ఇస్మాయిల్, ఞా4) ఇబ్రహీం (వీరిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి).

ఎస్వాధీనం చేసుకున్న సొత్తు:

ఎలాకెట్‌తో కూడిన సుమారు 2.5 తులాల బంగారు గొలుసు.

ఎఈ దొంగతనం కేసును ఛేదించడంలో చాదర్‌ఘాట్ పిఎస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్/ఎస్.ఐ శ్రీ బి. కృష్ణారెడ్డి మరియు అతని బృందం, ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. బి. మురారి, డి.ఐ శ్రీ బి. శ్రీనివాసరావుల మార్గదర్శకత్వంలో.. మలక్‌పేట్ డివిజన్ ఏసీపీ శ్రీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి, చార్మినార్ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీ కె. ఎండి. మజీద్‌ల పర్యవేక్షణలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. సత్వరమే స్పందించి కేసును ఛేదించిన పోలీస్ బృందాన్ని చార్మినార్ జోన్ డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఐజూ) ప్రత్యేకంగా అభినందించారు.

# ఓల్డ్ సిటీ గోల్డ్ మ్యాన్ సూర్యాభాయ్ అరెస్ట్...



హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిని అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ప్రాణ స్నేహితుడిని అని చెప్పుకొని లక్షల రూపాయలు వసూలు చేసిన సూర్యాభాయ్ ఒళ్లంతా బంగారం ధరించి గోల్డ్ మ్యాన్ సూర్యాభాయ్‌గా చెప్పుకుంటూ, తక్కువ ధరకు స్వచ్ఛమైన బంగారం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసాలు డబ్బులిచ్చి నెలలు గడుస్తున్నా బంగారం ఇవ్వలేదని ప్రశ్నించిన వారిపై ఎదురుతిరిగి బెదిరించిన సూర్యాభాయ్ దీంతో మోసపోయామని గ్రహించి బాధితులు ఫిర్యాదు చేయగా, సూర్యాభాయ్‌ని అరెస్ట్ చేసిన అత్తాపూర్ పోలీసులు...

# నిత్య పెళ్లికూతురు అరెస్ట్ దొండపూడి ద్రౌపది

**నిన్నేమో నిత్య పెళ్లి కొడుకుని చూశాము.. ఏలూరు జిల్లాలో..!!**

**నేడేమో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నిత్య పెళ్లికూతురు... తెరమీదకు..!!**

ఏలూరు జిల్లా/ మదనపల్లె



ఒకరికి తెలియకుండా మరొకరిని పెళ్లాడుతూ పలువురిని మోసం చేసిన యువతిని అనంతపురం జిల్లా పెదవడుగూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలు వజ్రపు మణి అలియాస్ శ్వేతారెడ్డి అలియాస్ కీర్తి (27)ని మదనపల్లె మండలం చీలకబైలు వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపిన పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు.

పశ్చిమ గోదావరి జిల్లా దొండపూడికి చెందిన నిందితురాలు ఒకరికి తెలియకుండా మరొకరితో.. ఇలా ఐదు పెళ్లిళ్లు చేసుకుంది. విజయవాడకు చెందిన మధ్యవర్తులు సుమప్రియ, అశోక్, శశికళ, రామకృష్ణతో చేతులు కలిపి ఎదురుకట్నం వచ్చేలా పెళ్లి సంబంధాలు కుదుర్చుకునేది. ఒకరితో పెళ్లి తర్వాత వారి వద్ద కొన్ని రోజులు ఉండి స్వస్థలానికి వెళ్లిపోయేది. ఈ క్రమంలో పెద్దవడుగూరు మండలం కాసేపల్లికి చెందిన యాపర్ల సుధీర్‌రెడ్డిని 2025లో వివాహం చేసుకున్న నిత్యపెళ్లికూతురు.. కొద్దిరోజులకే అతడికి చెప్పకుండా మాయమైంది. ఈ ఘటనపై సుధీర్ ఫిర్యాదుతో పెద్దవడుగూరు పీఎస్‌లో కేసు నమోదైంది. ఇటీవల కర్ణాటకలోని మల్లెకుప్పానికి చెందిన ఓ వ్యక్తిని పెళ్లి చేసుకుని ఆరు రోజుల తర్వాత మదనపల్లె వెళ్తుండగా.. చీకలబైలు వద్ద పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.

# రాజకీయ స్వార్థం కోసమే కులాల మధ్య వైసిపి చిచ్చు పెడుతోంది...

## కాపు నాయకుల ఆత్మీయ సమావేశాల పేరుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై బురదజల్లే ప్రయత్నాలు వైసీపీ నాయకులు మానుకోవాలి

## కాపు సామాజికవర్గానికి మేలు చేసింది టీడీపీనే...

వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ముగ్గురు నాయకులదే పెత్తనం...

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...




రావులపాలెం ,(కింగ్ )
కూటమి ప్రభుత్వంలో అన్నివర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కులాల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు వైసీపీ కాపుల మధ్య చిచ్చు పెట్టాలని కుటిల రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. కాపు నాయకుల ఆత్మీయ సమావేశాల పేరుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై బురదజల్లే ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు, కాపు సామాజిక వర్గం గమనిస్తోందన్నారు. వైసీపీ ఎప్పుడూ రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి పెట్టదని,దిగజారుడు రాజకీయాలు మాత్రమే చేస్తుందన్నారు.అందులో భాగంగా ఒక నేరస్తుడిని ముందుకు పెట్టి కాపు నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై అసత్య ప్రచారం చేస్తోందన్నారు. వైసిపి కాపు నాయకులను రాష్ట్రంలోని కాపు సామాజికవర్గం నమ్మే పరిస్థితి లేదన్నారు.కాపులకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాపు రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు.

2019 ఎన్నికల ప్రచార సమయంలో జగ్గంపేటలో కాపులకు రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాదని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బహిరంగంగానే చెప్పారని, అప్పుడు వైసీపీలో ఉన్న కాపు నాయకులు ఎవరూ ప్రశ్నించలేదన్నారు. ఇప్పుడు వైసీపీ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని గ్రహించి కాపు నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఈడబ్ల్యూఎస్ (జుఔా) 10 శాతం రిజర్వేషన్లలో రాష్ట్రంలో కాపులకు 5 శాతం ప్రయోజనం చంద్రబాబు కల్పించారని అన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ 5 శాతం రిజర్వేషన్లను నిలిపివేసిందన్నారు. ఇలా అడుగడుగునా కాపులపై వివక్ష చూపించడం వైసీపీకి అలవాటన్నారు.2019 నుంచి వైసీపీ పాలనలో రాష్ట్రంపై వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి వంటి నేతలే పెత్తనం చెలాయించారని, నేడు కాపులను ముందుకు పెట్టి రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కాపుల కోసం మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. వైసీపీ పార్టీ కోసం జీవితాంతం పోరాడిన కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో వెంటిలేటర్‌పై ఉన్నప్పుడు కూడా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇటీవల ఆయన కుమార్తె క్రాంతి చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.అధికారంలో ఉన్న సమయంలో పవన్ కళ్యాణ్ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేయించడమే కాకుండా, మెగాస్టార్ చిరంజీవిని ఇంటికి పిలిపించుకుని జగన్‌మోహన్ రెడ్డి అవమానకరంగా వ్యవహరించారన్నారు. ఈ విషయాలన్నింటినీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికే 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితమైన వైసీపీ రానున్న రోజుల్లో పూర్తిగా ప్రజల ఆదరణ కోల్పోతుందని హెచ్చరించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్వయం ఉపాధి రంగాల్లో కాపు యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.రాజకీయ స్వార్థం కోసం కులాల మధ్య చిచ్చుపెట్టి సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని, కాపు సమాజ ఐక్యత, రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్...

## కొత్తపేటలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండార సత్యానందరావు...



కొత్తపేట,(కింగ్ )
ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరేలా కృషి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే బండారు స్వయంగా ప్రజలతో మమేకమై వారి వద్ద నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 16 వినతులు వచ్చాయి. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ ఉపయోగపడుతుందన్నారు.

# ఎమ్మెల్యే బండారు కృషితో నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధి, మరమ్మత్తులకు రూ.1.06 కోట్ల నిధుల విడుదల...



కొత్తపేట,(కింగ్ )
రానున్న 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధి, మరమ్మత్తు పనుల నిమిత్తం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో రూ.1.06 కోట్ల నిధులు విడుదలయ్యాయి. పుష్కరాల పనుల్లో భాగంగా ఆలయాల ఇంప్రూవ్మెంట్స్ అండ్ స్పెషల్ రిపేర్ కింద ఈ గ్రాంట్లు మంజూరు అయ్యాయి.

కొత్తపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ.16 లక్షలు,

వాడపాలెం శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.13 లక్షలు,

వానపల్లి శ్రీ వైద్యనాథ స్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ.22 లక్షలు,

బిల్లకుర్రు శ్రీ మదన గోపాల స్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ.20 లక్షలు,

రావులపాలెం శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ.11 లక్షలు,

గంటి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ.12.50 లక్షలు

గంటి శ్రీ కేశవ స్వామి వారి ఆలయానికి రూ.11.50 లక్షలు మంజూరు అయ్యాయి.

ఆలయాల అభివృద్ధికి నిధుల విడుదలకు కృషిచేసిన ఎమ్మెల్యే బండారుకు ఆయా గ్రామాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డ్రగ్స్ మాఫియాపై డేగ కన్ను..

## మాదకద్రవ్యాలు వ్యక్తి, కుటుంబం, సమాజాన్ని చిన్నాభిన్నం చేస్తాయి
## యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి
## దేశానికే ఆదర్శంగా విప్లవాత్మక ఈగల్ ఏపీ
## జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ




ఎన్టీఆర్ జిల్లా ,(కింగ్ )
మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన "ఈగల్ ఏపీ" దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి (ఓల్డ్ జీజీహెచ్) వద్ద రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఈగల్ ఏపీ, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, వాకథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ నినాదాలు చేస్తూ, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం "ఈగల్ ఏపీ" ద్వారా మాదక ద్రవ్యాల సరఫరా, రవాణా, విక్రయాలపై డేగ కళ్లతో నిఘా ఉంచుతూ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకునేందుకు దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరమైన తీవ్ర దుష్పరిణామాలు తలెత్తుతాయని పేర్కొన్నారు. డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలు కూడా సహకరిస్తున్నాయని, "నషా ముక్త్ భారత్ అభియాన్"లో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.
ఈగల్ ఏపీ ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40 వేలకుపైగా ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆపరేషన్ చైతన్య ద్వారా రాష్ట్రంలో 'జీరో గంజాయి సాగు' లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్నారు. తమ ప్రాంతాల్లో గంజాయి లేదా మాదకద్రవ్యాల కార్యకలాపాలు గుర్తిస్తే ప్రజలు 1972 ఈగల్ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. డ్రోన్ నిఘా ద్వారా హాట్‌స్పాట్ ప్రాంతాల్లో మంచి ఫలితాలు సాధించినట్లు వెల్లడించారు. ఈగల్ ఏపీ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ యూనిట్ చైర్మన్ డా. జి.సమరం, జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్, ఎన్ఎస్ఎస్, ఎన్ సీ సీ అధికారులు, విద్యార్థులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కిమ్స్ అలైడ్ హెల్త్ సైన్సెస్ కళాశాల ఆప్టోమెట్రీ గ్రాడ్యుయేట్స్ కి లెన్స్కార్ట్ లో ఉద్యోగాలు



అమలాపురం ,(కింగ్ )
కిమ్స్ అలైడ్ హెల్త్ సైన్సెస్ కళాశాలలో బి.ఎస్.సి.ఆప్టోమెట్రీ పూర్తి చేసి కిమ్స్ హాస్పిటల్ లో ఇంటర్న్ షిప్ చేస్తున్న విద్యార్థులకు లెన్స్కార్ట్ సంస్థ క్యాంపస్ సెలక్షన్ డ్రైవ్ నిర్వహించి ఎనిమిది మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఖరారు చేశారని కిమ్స్ అలైడ్ హెల్త్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఫరీద్ బాబు తెలిపారు. ఎంపికైన వారికి ఈ నెల 26వ తేదీన కిమ్స్ ఎం.డి శ్రీ రవి కిరణ్ వర్మ చేతుల మీదుగా ఆఫర్ లెటర్స్ అందజేశారు. కిమ్స్ కళాశాల విద్యార్థులు ఈ నెలలో విడుదలయిన యూనివర్సిటీ పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని, నేడు వారు మంచి కార్పొరేట్ సంస్థలో ఉద్యోగాలు పొందటం చాలా ఆనందదాయకమని ఎం.డి. శ్రీ రవి కిరణ్ వర్మ గారు తెలిపారు. క్యాంపస్ సెలక్షన్ లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను, వారి వెనుక ఉండి ప్రోత్సహించి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కిమ్స్ చైర్మన్ శ్రీ కె.వి.వి.సత్యనారాయణ రాజు గారు, డీన్ డా.ఆనంద్ ఆచార్య గారు, మెడికల్ డైరెక్టర్ డా.హరి కిరణ్ వర్మ గారు, సి.ఏ.ఓ. శ్రీ రఘు గారు అభినందించారు.

# ఈ నెల 29న విజయవాడలో మెగా జాబ్ డ్రైవ్...

## 200కు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ.....

## జిల్లా నైపుణ్యాబివృద్ధి అధికారి,ఎస్. శ్రీనివాసరావు.

విజయవాడ ,(కింగ్ )
నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఘూాఘాణజ) ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన విజయవాడలో ప్రత్యేక ఉద్యోగ మేళా (Specific Job Drive) నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ అంతర్జాతీయ సంస్థ స్పార్క్ మింద (ాజుఘతీఎ వీఱఅఋ) కంపెనీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఈ డ్రైవ్ ద్వారా భర్తీ చేయనున్నారన్నారు.
ఈనెల29వ తేదీ (సోమవారం) ఉదయం 09:00 గంటలకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, ాజూజూశీంఌవ: రమేష్ హాస్పిటల్స్, గవర్నమెంట్ ×ు× కాలేజీ రోడ్, విజయవాడ వద్ద హాజరు కావాలని కోరారు.
ప్రొడక్షన్ అసోసియేట్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నామని,
8వ తరగతి నుంచి 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, దీ.ంవఎష్ట్ర మరియు పి.జి పూర్తి చేసిన వారు అర్హులు అన్నారు.
17 సంవత్సరాల నుండి 35 ఏళ్ల లోపు యువతీ యువకులు అర్హులన్నారు.
నెలకు రూ. 17,000/- నుండి రూ. 23,000/- వరకు (అర్హతను బట్టి). వేతనం ఉంటుందని అన్నారు. ఈఎస్ఐ (ESI), పి.ఎఫ్ (ూఖీ), అటెండన్స్ బోనస్ తో పాటు సబ్సిడీ భోజనం కల్పించబడుతుందన్నారు. ఎంపికైన వారు స్పార్క్ మింద, హోసూర్, బెంగుళూరులో ఉద్యోగం చేయవలసి ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user`registration వెబ్‌సైట్ నందు తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7207534666 నంబరును సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు ఆ ప్రకటనలో కోరారు.

# సాగు, త్రాగునీటికి ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం ,(కింగ్ )
జిల్లాలో సాగు నీరు, త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా జలవనరుల శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. కాలువలు, డ్రైన్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ప్రధాన కాలువలు, డ్రైన్లు, నీటి పారుదల వ్యవస్థ నిర్వహణ, వర్షాకాల పరిస్థితులు, సాగు నీటి లభ్యత, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.

# తపన సొసైటీ నిర్వహించిన ఆల్ ఇండియా
# న్యూమిస్మాటిక్ & ఫిలాటెలిక్ ఎక్స్‌పో

## ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )






తపన సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆల్ ఇండియా న్యూమిస్మాటిక్ & ఫిలాటెలిక్ ఎక్స్‌పో కార్యక్రమంలో తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఎక్స్‌పోలో ప్రదర్శించిన అరుదైన నాణేలు, తపాలా బిళ్లలు (స్టాంపులు), చారిత్రక నాణేల సేకరణలను పరిశీలించి,నిర్వాహకులను అభినందించారు.

ఇటువంటి ప్రదర్శనలు భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేయడంతో పాటు న్యూమిస్మాటిక్స్, ఫిలాటెలీ వంటి సేకరణల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

అనంతరం తపన సొసైటీ ప్రతినిధులు, నిర్వాహకులు మరియు సభ్యులను అభినందిస్తూ,ఎక్స్‌పో విజయవంతంగా నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి గారు, బీజేపీ తిరుపతి అధ్యక్షుడు సమాంచి శ్రీనివాస్, కూటమి నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటు సభ్యత్వం తీసుకోవాలి..

## ఓటు తొలగిస్తారన్న అపోహాలు వీడాలి..
## ఏవైనా సందేహాలు ఉంటే బిఎల్వోలు వద్ద సరిచేసుకోవాలి.
## మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచన..



మదనపల్లి ,(కింగ్ )

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో ఓటు హక్కును సంపాదించుకోవాలని మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచించారు. శుక్రవారం మదనపల్లి పట్టణం, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆవె విలేకరుల సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమాన్ని సమగ్రంగా దిగ్విజయం చేయాలని కోరుతూ మాట్లాడారు. ఓటర్ లిస్టులో తమ ఓటును తొలగిస్తారన్న అపోహలు వీడాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఓటును తొలగించరని, ఏవైనా సందేహాలు ఉంటే బిఎల్ఓ ల వద్ద సరిచూసుకోవాలని తెలిపారు. జూన్ 15 నుండి, జులై 14 సర్ కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదట ఓటర్ దరఖాస్తు ఫారాన్ని ఇంటింటికి వచ్చి బిఎల్వోలు అందజేస్తారని, ఆ తరువాత తగిన ప్రూఫ్ తో పూర్తి వివరాలు ఫీల్ చేసిన దరఖాస్తు ఫారాన్ని బిఎల్ఓ లకు అందజేయాలని చెప్పారు. మదనపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం 2,70,426 ఓట్లు ఉన్నారని, ఇప్పటివరకు 75% దరఖాస్తులను అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లు వారి ఇంటి వద్దకే వస్తారని, అర్హులైన వారు ఓటు హక్కును వినియోగించుకునేలా దరఖాస్తు ఫారాన్ని తీసుకొని పూర్తి వివరాలతో పొందుపరిచి తిరిగి ఇవ్వాలని తెలియజేశారు. ఈసీఐ. ఓటర్. వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని సబ్ కలెక్టర్ సూచించారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

# పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి

## జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## ఆర్థోపెడిక్ అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ తుపాకుల ఉదయ్ భాస్కర్



తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలనకు తల్లి తండ్రులు సహకరించాలని తిరుపతి ఉదయ్ హీలియోస్ హాస్పిటల్స్ ఛైర్మెన్ ఆర్థోపెడిక్ అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ తుపాకుల ఉదయ్ భాస్కర్ తెలిపారు. ఈ నెల 28వ తేదీన ఆదివారం జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారిని శాశ్వితంగా రూపుమాపాలని ప్రముఖ అర్థో పెడిక్ వైద్య నిపుణులు ఉదయ్ హిలియోస్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఉదయ్ భాస్కర్ కోరారు. ఈ నెల 28 న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఐదేండ్ల లోపు వయసున్న 49.20 లక్షల మంది చిన్నులకు పోలియో చుక్కలు వేయనున్నారు. ఇందుకోసం 29, 873 పోలియో కేంద్రాలు, 1,757 ప్రత్యేక బృందాలు, 1,31 లక్షల మంది సిబ్బందిని సిద్దం చేసారు. 68.67 లక్షల వ్యాక్సిన్ మోతాదు లను జిల్లాలకు పంపిణీ చేశారని డాక్టర్ తుపాకుల ఉదయ్ భాస్కర్ తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 1937 పల్స్ పోలియో కేంద్రాలు, 84 మొబైల్ కేంద్రాలు, 57 ట్రాన్సిట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని జిల్లా వ్యాప్తంగా 2.59.843 మంది ఐదేండ్ల లోపు చిన్నులకు పోలియో చుక్కలు వేయనున్నారు అని తెలిపారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో మూడు రోజుల పాటు పోలియో చుక్కలు వేయనున్నారు అని డాక్టర్ తుపాకుల ఉదయ్ భాస్కర్ తెలిపారు. తిరుపతి నగరంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, హాస్పిటల్స్ పాఠ శాలలు కళాశాలలు అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేయనున్నారు అని పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్ల లోపు చిన్నారులందరూ పోలియో చుక్కలు వేయించుకొని పోలియో మహమ్మారిని శాశ్వితంగా సమైక్యంగా కలిసి నిర్మూలించాలని తిరుపతి ఉదయ్ హిలియోస్ హాస్పిటల్స్ ఛైర్మెన్ ఆర్థోపెడిక్ అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ తుపాకుల ఉదయ్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

# కంబాలపల్లి లో వైభవంగా ధ్వజారోహణం..

బి.కొత్తకోట ,(కింగ్ )



బి.కొత్తకోట మండలం కంబాలపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ సీతారాముల విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా శుక్రవారం కంబాలపల్లి గ్రామస్తులు ధ్వజారోహణం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా రేపు శనివారం జరబోయే విగ్రహ ప్రాణప్రతిష్ఠ వైభవంగా జరిగే పూజ కార్యక్రమం లో భక్తాదులు పాల్గొనీ దైవ కృపకు తోడుకావాలని దేవదేవుని ఆశీస్సులు పొందాలని తీర్థ ప్రసాదాల వితరణ స్వీకరించాలని కంబాలపల్లి వాసులు కోరుతున్నారు.

# రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

కాళ్ల: ,(కింగ్ )



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాళ్ల మండలం కాళ్లకూరు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న రీ-సర్వే పనులు, భూ హద్దుల నిర్ధారణ, రికార్డుల నమోదు, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ-సర్వే రికార్డులను తనిఖీ చేసి, గ్రామ మ్యాప్‌ను పరిశీలిస్తూ సర్వే పురోగతి, భూ వివరాల నమోదుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు, పోరంబోకు భూముల వివరాలు, వాటి రక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి సమగ్ర సమాచారం సేకరించారు. గ్రామంలో ప్రతి భూ యజమానికి సంబంధించిన హద్దులు ఖచ్చితంగా నిర్ధారించేలా సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ప్రజలకు పారదర్శక సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రీ-సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, రికార్డుల నమోదు ప్రక్రియను కూడా వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా, భూ రికార్డులు మరింత ఖచ్చితత్వంతో రూపొందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ సేవలపై కూడా జాయింట్ కలెక్టర్ ఆరా తీసి, సేవల అందజేతలో జాప్యం లేకుండా, ప్రజలకు సత్వర సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ సుందర్ సింగ్, వీఆర్వో సీతారాము, సర్వేయర్ వంశీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్ లో వైసీపీ ఓటర్లను కాపాడుకోవాలి..

## వైయస్సార్సీపి ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి..
## మదనపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్..
## హాజరైన మేధావుల ఫోరం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వి. ఎస్ రెడ్డి..

మదనపల్లి ,(కింగ్ )




మదనపల్లి నియోజకవర్గంలో ప్రతి వైఎస్ఆర్సిపి ఓటర్ ను కాపాడుకునే బాధ్యత ఆంధ్ర పై ఉందని ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం కోసం మదనపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను అధిష్టాన వర్గం సూచన మేరకు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి సందర్శించి సమీక్షా సమావేశం నిర్వహించారు.మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆమెకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సమాచార వ్యవస్థ, పోలింగ్ కేంద్రాల వారీగా జరుగుతున్న సమన్వయ ప్రక్రియ, బీఎల్‌ఏల పనితీరు, రోజువారీ నివేదికల నిర్వహణను ఆమె పరిశీలించారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్న తీరును ప్రశంసించారు.

ఈ సందర్భంగా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి మదనపల్లె నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వారీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతి, బీఎల్‌ఏల పనితీరు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ మాట్లాడుతూ, “మదనపల్లి నియోజకవర్గంలోని ప్రతి అర్హ ఓటరు ఓటరు జాబితాలో కొనసాగేందుకు పార్టీ యంత్రాంగం అత్యంత బాధ్యతాయుతంగా పనిచేస్తోందని, బీఎల్‌ఏలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని,ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా పార్టీ అన్ని స్థాయిల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తుంది” అని తెలిపారు.

రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరసింహా రెడ్డి మాట్లాడుతూ, “స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, పార్టీ నియమించిన బీఎల్‌ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా అత్యంత కీలకమైనది కావడంతో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్తాం అని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి మాట్లాడుతూ, “ప్రతి అర్హ ఓటరుకు న్యాయం జరిగేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని పార్టీ నాయకులు, బీఎల్‌ఏలకు సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా నిలవాలని” పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్ నవాజ్, మదనపల్లి రూరల్ బూత్ కమిటీ అధ్యక్షుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి, నిమ్మనపల్లి బూత్ కమిటీ అధ్యక్షులు రామమోహన్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, గ్రానైట్ మహేశ్ , బయ్యా రెడ్డి, వడిగల శ్రీకాంత్, గుడిటి చరణ్, శంకర్ నాయక్, భాను, పవన్ నాసీర్, జహీర్ తదితరులతో పాటు బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.

## ప్రవాసాంధ్ర ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో

# మోస వరప్రసాదరావుకు ఆత్మీయ సత్కారం

వజ్రపుకొత్తూరు ,(కింగ్ )



కళారంగానికి, సామాజిక సేవా రంగానికి అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని ప్రముఖ సినీ నటులు, సి.నారాయణ రెడ్డి అవార్డు గ్రహీత లండ రుద్రమూర్తి మాస్టర్ కొనియాడారు. ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ నెహ్రూ సాంస్కృతిక భవనంలో ప్రవాసాంధ్ర ప్రజా నాట్య మండలి (భిలాయ్) ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల కళాకారుడు, సామాజిక సేవకుడు, అక్కుపల్లి శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షులు మోస వరప్రసాదరావుకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మహాకవి శ్రీశ్రీ స్థాపించిన ప్రజానాట్యమండలి భావజాలంతో, గత 46 సంవత్సరాలుగా భిలాయ్ ప్రాంతంలోని ప్రవాసాంధ్రులు ప్రజా నాట్య మండలిగా ఏర్పడి చేస్తున్న సామాజిక, సాంస్కృతిక సేవలను ఈ సందర్భంగా వక్తలు అభినందించారు. ప్రముఖ కవి, రచయిత, రంగస్థల నటులు మొరిపల్లి బాబురావు మాస్టర్ సభాధిపతిగా వ్యవహరించిన ఈ సభలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

కవి, రచయిత సాగూరు నారాయణ స్వామి మాట్లాడుతూ.. వరప్రసాద్ నాటికలు,నాటకాలు ప్రదర్శించడమే కాకుండా, తోటి కళాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా వికలాంగులకు ఆయన చేసిన సేవలు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చాయని, అందుకే అతి చిన్న వయస్సులోనే అక్కుపల్లి గ్రామ సంఘం అధ్యక్షులుగా ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు.

మరో ప్రముఖ కళాకారుడు, కవి, గాయకుడు బర్రి ఈశ్వరరావు మాట్లాడుతూ.. వరప్రసాదరావు తండ్రి, స్వర్గీయ మోస దొరస్వామి గారు పౌరాణిక, సాంఘిక నాటకాల్లో అద్భుత ప్రదర్శనలు ఇచ్చారని గుర్తుచేశారు. తండ్రి అందించిన ఆదర్శవంతమైన వారసత్వాన్ని, సద్గుణాలను పునికిపుచ్చుకుని వరప్రసాద్ సామాజిక సేవలో రాణించడం అభినందనీయమన్నారు. గాయకుడు మొరిపల్లి ధర్మారావు మాట్లాడుతూ స్వర్గీయ మోస దొరస్వామి గారు నటనపై మక్కువతో భిలాయ్ స్టీల్ ప్లాంట్ (దీూ) ఉద్యోగాన్ని సైతం వదులుకుని నటుడిగా, రైటర్ గా గుర్తింపు పొందారని, తండ్రి బాటలోనే కుమారుడు పయనించడం శుభపరిణామన్నారు.

సన్మానం అనంతరం మోస వరప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రవాసాంధ్ర ప్రజా నాట్య మండలి వారు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేదికపై తన తండ్రి రంగస్థల సేవలను స్మరించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని భావోద్వేగానికి లోనయ్యారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో తెలుగు మహాసభలు, ఉగాది పురస్కారాలు, పరిషత్ నాటకాలు నిర్వహిస్తూ, వేలాది మంది కళాకారులను తీర్చిదిద్ది సినీ రంగానికి సైతం పరిచయం చేసిన ప్రజా నాట్య మండలి సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కవి వడ్డి అప్పారావు తన కవితలతో అలరించగా.. గాయకులు బర్రి ఈశ్వరరావు, చీగటి గణపతి తమ మధురమైన గాత్రంతో పసందైన పాటలు పాడి సభను ఉర్రూతలూగించారు. ఈ వేడుకలో ప్రజా నాట్య మండలి కార్యదర్శి జన శ్రీనివాస్, సభ్యులు మడ్డు జానకిరావు, యంపళ్ళ అప్పలస్వామి, బైవల్లి అప్పారావు, కృష్ణమూర్తి, తమ్మారావు తదితర ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

# టిడిపిని నమ్ముకున్న దళితులకు న్యాయం చేయండి !

## వెదురుకుప్పం ఎస్సీ నేతల విజ్ఞప్తి- మోహన మురళి తొలగింపు తగదు

## -కిషన్ తెదేపా కు ఒక్కసారి కూడా ఓటు వేయలేదు

గంగాధర నెల్లూరు



టిడిపిని నమ్ముకున్న దళితులకు న్యాయం చేయాలని వెదురుకుప్పం మండలానికి చెందిన నేతలు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వెదురుకుప్పంలో జరిగిన మీడియా సమావేశంలో మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు చొక్కా మహేష్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెంజి వరప్రసాద్,మాంబేడు పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అనిల్ తదితరులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న మొత్తం 36 వేల ఓట్లలో రెడ్లు 14 వేలు, ఎస్సీలు 12 వేలకు పైగా ఉన్నారని తెలిపారు. అయితే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మోహన్ మురళిని మండల అధ్యక్షునిగా తొలగించి కనీసం ఒక సారి కూడా తెలుగు దేశానికి ఓటు వేయని కిషన్ ను అధ్యక్షుడ్ని చేయడం అన్యాయం అన్నారు. అతనికి ఓటు హక్కు కూడా లేదని, భారత పౌరసత్వం కూడా లేదని చెప్పారు. పక్కన ఉన్న కార్వేటినగరం మండలంలో యాదవ్ సామాజిక వర్గానికి చెందిన చంగల్రాయ యాదవ్ మండల అధ్యక్షునిగా ఉన్నారని, అయినా అదే సామాజిక వర్గానికి వెదురుకుప్పం మండలం కేటాయించడం అన్యాయమని అన్నారు. గత ఏడాది అధిక ఓట్లు ఉన్న ఎస్సీలకు గంగాధర నెల్లూరు, వెదురుకుప్పం మండల అధ్యక్ష పదవులు ఇచ్చారని తెలిపారు. రెడ్లకు ఒక మండలం కూడా కేటాయించలేదని చెప్పారు. అయితే యాదవులకు రెండు మండలాలని కట్టబెట్టడం దురదృష్టకరమని వాపోయారు.ఇప్పుడు ఒక రాష్ట్ర స్థాయి నాయకుడి ఒత్తిడికి లొంగి వెదురుకుప్పంలో ఎస్సీ అధ్యక్షుడిని తొలగించి వేరే వారిని నియమించడం ప్రజాస్వామ్యం కాదని ఆవేదన వెల్లబుచ్చారు. ఒక వేళ మార్చాలి అనుకుంటే మరో ఎస్సీ లేదా రెడ్డికి అవకాశం కల్పించి ఉంటే సామాజిక న్యాయం జరిగేదన్నారు. పాలసముద్రంలో మాత్రం కమ్మ సామాజిక వర్గానికి చెందిన శివా నాయుడును తొలగించి అదే సామాజిక వర్గానికి చెందిన వాసుదేవ నాయుడును నియమించారని తెలిపారు. దీనిని బట్టి కొందరు టిడిపి నేతలు దళితులను చిన్న చూపు చూస్తున్నారని భావించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇక నైనా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వెదురుకుప్పం మండల అధ్యక్షునిగా మోహన్ మురళిని కొనసాగించాలని లేదా రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్,మండల క్రిస్టియన్ అధ్యక్షులు చొక్కా మహేష్, మారేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు&మాజీ సర్పంచ్ అన్బురాశి,మాజీ సర్పంచ్ మొగిలయ్య,మాంబేడు గ్రామ కమిటీ అధ్యక్షుడు అనిల్, పల్లాలు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామయ్య, యనమలమంద గ్రామ కమిటీ అధ్యక్షుడు గుణశేఖర్,మాజీ సర్పంచ్ గంగాధరం,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి లు గాంధీ,హరినాథ్, మండల టిడిపి డాక్టర్స్ అధ్యక్షులు యోగేశ్వర్, బూత్ కన్వీనర్ భరత్ దళిత సీనియర్ నాయకులు రామచంద్రయ్య చంద్రశేఖర్,ప్రశాంత్,రవి,రాజేంద్ర,సతీష్,హరి,తేజవతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్

రామభద్రపురం,(కింగ్ )

శనివారం భూసాయవలస కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి సమక్షంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు తహసిల్దార్ అజురఫీజాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న 22 పంచాయతీల ప్రజలు తమ సమస్యలను నేరుగా అర్జీలు రూపంలో అందజేయవచ్చునని తెలిపారు. ఇక్కడ ఇచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారం త్వరలోనే జరిగే అవకాశం ఉంటుందన్నారు.

# మాదకద్రవ్య నిర్మూలనే ప్రధాన ధ్యేయం-సీఐ శ్రీనివాస్

రామభద్రపురం,(కింగ్ )




మాదక ద్రవ్య నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు బొబ్బిలి రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య నిర్మూలనా దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులతో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గాన్ని ఎంచుకోవాలని మత్తు,మాదక ద్రవ్య సేవనం, రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాల పట్ల ఆకర్షితులు కారాదన్నారు. మహిళలు,చిన్నపిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని వేదింపులకు గురుచేస్తే ఫోక్సో కేసులు తప్పవని హెచ్చరించారు. గుడ్, బాడ్ టచ్లపై అవగాహన కల్పించారు.ప్రమాద రహిత ప్రయాణాలు లక్ష్యం కావాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ఎలా వ్యవహరించాలో ఉదాహరణలతో వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో విద్యార్థులంతా ఏకాగ్రతగా చదువుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైన్ షాపుల కంటే అక్రమ బెల్ట్ షాపులు జోరు

## నెల మామూళ్ల మత్తులో పెంచి పోషిస్తున్న ఎక్సైజ్ అధికారులు

చిత్తూరు బ్యూరో ,(కింగ్ )



పలమనేరు పట్టణంలో ప్రభుత్వ అనుమతితో 11 మద్యం దుకాణాలు నెలకొల్పుకున్నారు. విక్రయాలు పై ఏమాత్రం పరిశీలించ కుండా ఇష్టరాజ్యంగా నిర్వాహకులు వ్యవహరిస్తుంటే, అధికారులు పట్టించుకోలేదు. అలాగే పలమనేరు మండలంలో ఏ ఒక్క ప్రభుత్వ అనుమతితో వైన్ షాపులు మంజూరు కాలేదు. ఇదే అదునుగా భావించిన కొంతమంది బెల్ట్ షాపు ప్రారంభించారు విక్రయాలు జరుపుతున్నారు పది పంచాయతీల్లో ఎక్కడ చూసినా బెల్ట్స్ షాపులు వెలిసాయి నిర్వాహకుల నుండి నెల నెల మామూళ్ల అందుకుంటూ

అధికారులు పట్టించుకోవడం లేదని నిర్వాహకులే చెబుతున్నారు. దీనిబట్టి చూస్తే అవినీతి అక్రమాల మధ్య ఎక్సైజ్ శాఖ అధికారులు ఎంత కూరుకు పోయారో ఉన్నత అధికారులకు జిల్లా కలెక్టర్ వంటి అధికారులకు తెలీదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అక్రమ మద్యం తో పాటు ప్రభుత్వమద్యం సీసాలు జోరు అందుకున్న నేపథ్యంలో తాగి మత్తులో వాహనాల నేర్పి ప్రమాదాలకు లోనై కుటుంబాలకు దూరమవడం కుటుంబాలను విచ్చిన్నపరచడం జరుగుతుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి బెల్ట్ షాపులను కట్టడి చేసి మద్యం షాపులో నియమ నిబంధనలతో అమ్మకాలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# పంపిణీకి సిద్ధంగా వరి విత్తనాలు

## ఏడీ మధు సూదనరావు

రామభద్రపురం,(కింగ్ )



బొబ్బిలి వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్లో బొబ్బిలి, బాడంగి,తెర్లాం,రామభద్రపురం మండలాలకు 4210 క్వింటాళ్ల వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయశాఖ మధుసూదనరావు తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రాయితీ పోగా క్వింటాకు వెయ్యి రూపాయల చొప్పున ఈ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఎంటీయు1224,1121,3291, 5204, 5064 రకాలు ఉన్నాయని తెలిపారు. ఎల్నినో ప్రభావం వలన ఈ ఏడాది వర్షపాతంలో హెచ్చుతగ్గులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యవసాయశాఖ శాస్త్రవేత్తల సూచన మేరకు ఈ ఏడాది ఎరువులు కూడా తక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని పచ్చిరొట్ట ఎరువులు, నానో ఎరువులపై దృష్టిసారించాలని కోరారు. అలాగే ఈ ఏడాది వరి విత్తనాలకు విత్తనశుద్ధి చేయాలని, సూడోమోనాస్ శిలింద్ర నాశిని పొడర్ను విత్తనాలకు పట్టించి నాటాలని సూచించారు. డివిజన్లో ఇప్పటికే 50శాతం ఎరువుల కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులకు ఎరువుల సమతుల్యం, సేంద్రీయ ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏవో అమరశివ పాల్గొన్నారు.

# ప్రజాధనం లక్షలు వెచ్చించారు

## -నిరుపయోగంగా వదిలేశారు

చిత్తూరు బ్యూరో ,(కింగ్ )



ప్రజల సొమ్మును లక్షల్లో వెచ్చించి నిర్మాణాలను నిరుపయోగంగా వదిలేయడం పట్ల విమర్శులు దారితీస్తున్నాయి. ఇలాంటివి కోల్డ్ స్టోరేజ్ భవనాలు రైతుల కోసం నిర్మించి రైతుల ఆశల్లో నీళ్లు వదిలారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పలమనేరు బైరెడ్డిపల్లి మండలం పరిధిలో దేవదొడ్డిగ్రామం పంచాయతీ రైతుల కోసం నిర్మించిన కోల్డ్ స్టోరేజ్ ఇలా బేలగా ఉండడం గమనించిన రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కోల్డ్ స్టోరేజ్ భవనాలు నిర్మించడం వదిలేయడం ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రయత్నం చేస్తున్నారు. పిచ్చి మొక్కలు మొలిచాయి. ఆవరణ అంత పారిశుద్యం లోపం కంపు గబ్బుగా ఉంది

# డెయిరీ నగర్ లో అర్హులందరికీ పట్టాలు ఇవ్వండి

## గ్రీవెన్స్ లో గిడ్డి ఈశ్వరి ని అభ్యర్థించిన ఆ గ్రామస్తులు

పాడేరు ,(కింగ్ )

చింతపల్లి మండలం డెయిరీ నగర్ గ్రామస్తులు ఎంతోకాలంగా భూములు సాగు చేసుకుంటున్నా సరే ఇప్పటి వరకు తమకు పట్టాలు అందించలేదని అర్హులైన వారందరికీ పట్టాలు అందించి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులుగిడ్డి ఈశ్వరిని అభ్యర్థించారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. డెయిరీ నగర్ గ్రామస్తులు గ్రీవెన్స్ లో తమ సమస్యను విన్నవించారు. 50 సంవత్సరాలకు పైబడి ఆ గ్రామంలో నివాసం ఉంటూ భూములు సాగు చేసుకుంటున్న సరే తమకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తమకు అది తప్ప మరొక ఆధారం లేదని తమను ఆదుకోవాలని వారంతా ఈశ్వరిని అభ్యర్థించారు. పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు అధికారుల చుట్టూ తిరుగుతున్న సరే వంకలు పెట్టి తమకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వారంతా పేర్కొన్నారు. ఈ విషయంపై ఈశ్వరి చింతపల్లి తహసిల్దార్ తో ఫోన్లో మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించాలని ఆమె ఆదేశించారు. ఈ సమస్యపై వెంటనే జాయింట్ కలెక్టర్ కు నివేదిక అందించి అర్హులు జాబితాను సిద్ధం చేయాలన్నారు. అవసరం అనుకుంటే ఉన్నతాధికారులతో మాట్లాడేందుకు తాను వస్తానని ఈ సమస్య పరిష్కారం కోసం స్థానికులు అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై జేసీ కి సవివరంగా తెలియజేసి త్వరితగతిన పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. దీనికి తహసిల్దార్ గారు స్పందిస్తూ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభమైందని అన్ని విషయాలు జెసి గారి దృష్టికి తీసుకెళ్లినట్లుగా







తెలిపారు. త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ గ్రీవెన్స్ లో నూతన పెన్షన్లు మంజూరు చేయాలని పలువురు అభ్యర్థించారు. గ్రామాలలో ఇప్పటికీ తాగునీటి సమస్య ఎద్దడి ఉందని, డ్రైనేజీ నిర్మాణం చేయక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని, చెత్త ఎక్కడికి అక్కడ పేరుకు పోతుందని ఆ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పలువురు గ్రీవెన్స్ ను ఆశ్రయించారు. గ్రామాల్లో భూముల రీసర్వే జరుగుతున్న నేపథ్యంలో రైతులు లేకుండానే సర్వేలు చేస్తున్న అంశాలపై కూడా ఈ గ్రీవెన్స్ సృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలపర్తి గోవిందరావు మాస్టర్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్ర విజయ రాణి గారు, పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ , చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు , డెయిరీ నగర్ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో

## కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు గౌరవ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు


## వారానికి మూడు రోజులు అన్న సమారాధన కార్యక్రమం

పాడేరు ,(కింగ్ )

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు







శాసనసభ్యులు గౌరవ మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారి ఆదేశాల మేరకు అమ్మవారు ఆలయంలో భక్తులు పెరుగుతుండడంతో అలాగే వారానికి మూడు రోజులు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తుండడం భక్తుల దాహం తీర్చుకొరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 500 లీటర్లు మినరల్ వాటర్ ప్లాంట్ ఈరోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగినది అమ్మవారి ఆలయంలో నిరంతర చలివేంద్రం ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబునాయుడు చెప్పడం జరిగినది ఈరోజు అమ్మవారి సన్నిధిలో సుమారు నగదు 1,60,000తో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఇది మా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరగడం మాకు చాలా సంతోషంగా ఉందని ఇంకా ముందు ముందుకి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయి కొరకు ప్రముఖ రాజకీయ నాయకులు జిల్లా అధికారులు గిరిజన సంఘాలు వ్యాపార సంఘాలు అమ్మవారి భక్తులు సాయ సహకారాలు అందించాలని కోరుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ బంజంగి కాంతమ్మ కరాటే మాస్టర్ బాకూరి పాండురాజు ఆలయకమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ బోనంగి వెంకటరమణ కిల్లు చంద్రమోహన్ కుమార్ కొణతాల సతీష్ గబలంగి శంకర్రావు బింగినపల్లి హరిబాబు కురస లక్ష్మయ్య గూడెపు సూర్య ప్రకాష్ పలాసి రమణమ్మ జంపారంగీ సత్తిబాబు మోద స్వరూప ఆలయ కమిటీ గుమస్తాలు ఏ సత్యనారాయణ రామారావు తదితరులు పాల్గొన్నారు

# మండల పరిధిలోని ఓటర్లకు 25929 ఫారాలు పంపిణీ -ఎమ్మార్వో ప్రమీల

సదుం,,(కింగ్ )

అన్నమయ్య జిల్లా సదుం మండల పరిధిలో ఇప్పటివరకు 25929 ఓటర్ల ఫారాలు పంపిణీ చేసినట్లు ఎమ్మార్వో ప్రమీల స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం నడిగడ్డ గ్రామ పంచాయతీ కసిరెడ్డి గారి పల్లి లో బూత్ నెంబర్ -194లో సర్ ఓటర్ల ఇంటింటా సర్వే ఆన్లైన్ ప్రక్రియ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 28039మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇంకా 3235 మందికి ఫారాలు అందజేయాలని చెప్పారు. శని ఆదివారాల్లో బిఎల్ఓలు వారికి కేటాయించిన గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని



ఆమె ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలను నింపి తీసుకోవాలన్నారు. బిఎల్ఓ లకు సెలవులు లేవని పేర్కొన్నారు. నడిగడ్డలో ఇప్పటివరకు 110 ఓటర్ల ఫారాలనుల ఆన్లైన్ చేసినట్లు బిఎల్వోలు తెలిపారు. ఇదే కాకుండా సదుంలోని 184 బూత్ లో ఫారాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా ఫారాల పంపిణిని మరింత వేగవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నరసింహులు , మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, సయ్యద్ బాషా, వైస్ఎంపీపీ బిఎల్ఎ పుట్రాజు, బి ఎల్ ఓ సుబ్రహ్మణ్యం,చిన్నప్ప, మునిరాజా, షబ్బీర్ రమేష్, రవి, గ్యాస్ భాషా, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల పండక్కు వెళ్లి తిరుగు ప్రయాణంలో

## కారు ఆటోను ఢీకొనడంతో ముగ్గురు మృతి

అన్నమయ్య జిల్లా,(కింగ్ )

జిల్లాలోని పీలేరు పట్టణంలో పీర్ల పండుగకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్లే క్రమంలో కారు ఆటోను ఢీకొంది ఈ ప్రమాదంలో అక్కడి కక్కడే ముగ్గురు మృతి చెందారు. పీలేరు మండలం టానా వడ్డిపల్లి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పీర్ల పండుగకు వెళ్లి తిరిగి వస్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టడంతో రేగళ్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ముబారక్, మెహరున్ బీ, ఆమె



మనవడు వాహిద్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడగా, 108 అంబులెన్స్ ద్వారా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో రేగళ్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తండ్రి మందలించాడని ప్రాణాలు తీసుకున్న కొడుకు



పోలవరం జిల్లా, రాజవొమ్మంగి మండలం,,(కింగ్ )

జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలగలపాలెం గ్రామానికి చెందిన వంజూరి లక్ష్మణ్ (30) అనే వ్యక్తికి మద్యపానం చేసే అలవాటు ఉండేది. ప్రతిరోజూ మద్యం సేవించి ఇంటికి వస్తుండటంతో అతని తండ్రి గంగరాజు పలుమార్లు మందలించేవారు. ఈ క్రమంలో 25-06-2026 తేదీన కూడా మద్యం సేవించి ఇంటికి వచ్చిన లక్ష్మణ్‌ను తండ్రి మందలించగా, మనస్తాపానికి గురైన అతను ఇంటి వద్ద ఉన్న పురుగుల మందును సేవించాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అడ్డతీగల సీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్‌లో మృతి చెందాడు. మృతుని తండ్రి గంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జడ్డంగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా పీర్ల పండగ పట్టణంలో పీర్లు ఊరేగింపు

అన్నమయ్య జిల్లా ,(కింగ్ )

జిల్లాలోని పుంగనూరు పట్టణంలో ఈరోజు అనగా శుక్రవారం తేదీన 26-06-2026 మొహరం పండుగను పురస్కరించుకుని పట్టణంలోని కుమ్మరవీధి, సుబేదారువీధి, ప్యాలెస్ ఆవరణంలో ముస్లింలు పీర్ల పండుగను కోలాహలంగా నిర్వహించారు. ప్రార్థనలు చేశారు. పీర్లకు అత్యంత సుందరంగా పూలు అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. పీర్ల చావిడిలో పీర్లకు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి అగ్నిగుండం ఏర్పాటు చేశారు. పలువురు ప్రార్థనలు చేస్తూ అగ్నిగుండంలో ప్రవేశం చేశారు. మతగురువుల ప్రార్థనల నడుమ హిందూముస్లింలు అధిక సంఖ్యలో మొహరం వేడుకల్లో పాల్గొనడం గమనార్హం.



# పుష్కలంగా నీళ్లు ఉన్న మరమ్మతులకు నోచుకోని చేతి పంపు

సదుం,(కింగ్ )

అన్నమయ్య జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లి పంచాయతీ పరిధిలోని మొరవపల్లి మలుపు వద్ద అందరికీ దాహదీర్ధిని తీర్చే చేతిపంపు గత కొద్ది రోజులుగా మరమ్మత్తులకు నోచుకోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు వారి పల్లె పంచాయతీ అయ్యావాని



చెరువు మొరవపల్లె వద్దగల చేతిపంపు దాదాపు మూడు నెలల క్రితం బోరుబావిలోని పైపులు పూర్తిగా దెబ్బ తినడంతో పని చేయడం లేదని వారు పేర్కొన్నారు. పలుమార్లు గ్రామ సెక్రటరీకి, ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని వారు పేర్కొన్నారు. ఈచేతి పంపు పనిచేయకపోవడంతో ఇటు పాదాచారులు, మామిడి తోపులకు వచ్చే కూలీలకు ఇబ్బందికరంగా మారింది. ఇదే కాకుండా ఉప్పరపల్లె, మాదిగ పల్లె, నల్లరాళ్లపల్లె గ్రామస్తులు కూడా ఈ చేతిపంపు మీదే ఆధారపడినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి మండుతున్న ఎండాకాలంలో దాహదీర్ధిన్ని తీర్చే చేతి పంపును మరమ్మతులు చేసి పుణ్యం కట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య చికిత్స వైద్య శిబిరం

ఎమ్మిగనూరు,(కింగ్ )

ఎమ్మిగనూరు పట్టణంలో మాచాని సోమప్ప మెమోరియల్ హాలులో కీర్తిశేషులు బుదూరు వీరారెడ్డి జ్ఞాపకార్థంగా 28 వ తేదీన రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య చికిత్స వైద్య శిబిరాన్ని నిర్వహిస్తుట్లు రావుస్ డిగ్రీ కళాశాల, దీక్షా జూనియర్ కళాశాల నిర్వాహకులు తిరుమల్ రెడ్డి, సుజనా రెడ్డి తెలిపారు. కార్యక్రమం భాగంగా కర్నూలు వి ఆర్ మల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు,కర్నూలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె సంభందించిన పరీక్షలను నిపుణులైన వైద్యులచే నిర్వహిస్థారమని తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం లో పెద్ద ఎత్తున రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు.

# రుద్రవరం ఆదర్శపాఠశాల కి గర్వకారణమైన మరో ఘనత.

రుద్రవరం.,(కింగ్ )



నంద్యాల జిల్లా స్థాయిలో 20 ఆదర్శ పాఠశాల లో మూడు పాఠశాల లు మాత్రమే మంచి ఫలితాలు సాధించాయి. వాటి లో భాగంగా, 99.89 శాతం తో జిల్లాలో రుద్రవరం ఆదర్శ పాఠశాల ద్వితీయ స్థానం సాధించి, రేపు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనీయా
చేతుల మీదుగా అభినందన పురస్కారం అందుకోనున్నారు . ఈ పాఠశాల కుటుంబం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అన్నారు.
ఈ అరుదైన గుర్తింపు మా విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల అంకితభావానికి, తల్లిదండ్రుల సహకారానికి, గ్రామ పెద్దలు ,జిల్లా, మండల అధికారులు మీడియా మిత్రులు మరియు జాయింట్ డైరెక్టర్ తాహెరా సుల్తానా సమర్థ నాయకత్వానికి నిదర్శనం అని అన్నారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని ప్రిన్సిపాల్ అన్నారు. జిల్లాలో 2వ స్థానం జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా సత్కారం అందు కో పోతున్నామన్నారు.

# రెవెన్యూ అధికారుల మాయాజాలం. పోరంబోకు భూమిని ఓ వ్యక్తికి అప్పగింత.

## రూ 10 లక్షలకు విక్రయం.

రుద్రవరం.,(కింగ్ )



రుద్రవరం మండలంలోని కోటకొండ రెవెన్యూ కే.కొత్తూరు గ్రామంలో సర్వే నంబర్ 571/1ఏ లో ఉన్న 1.30 ఎకరాల పోరంబోకు భూమిలో, 10 సెంట్ల స్థలాన్ని రెవెన్యూ అధికారులు ఒక వ్యక్తికి కేటాయించగా, సదరు వ్యక్తి సెంట్ రూ.లక్ష చొప్పున మొత్తం రూ.10 లక్షలకు విక్రయించాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పదుల ఏళ్లుగా తాము ఆ భూమిని వాడుకుంటున్నామని చెబుతున్న గ్రామస్థులు, తమకు తెలియకుండానే రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి భూమిని కేటాయించడంపై గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను నిలదీశారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ నాగవీణ, దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 12 వ పిఆర్సి ని నియమించాలి- యుటిఎఫ్

## మాట్లాడుతున్న యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి

ఎమ్మిగనూరు,(కింగ్ )



12 వ పిఆర్సి నియమించాలని యుటిఎఫ్
యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి యూఆర్ఏ రవికుమార్, నవీన్ పాటి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయము నందు ఎమ్మిగనూరు డివిజన్ లోని యుటిఎఫ్ నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి యూఆర్ఏ రవికుమార్, నవీన్ పాటి మాట్లాడుతూ అసంబద్ధమైన వర్క్ అడ్జస్ట్మెంట్ రద్దు చేయాలని, జీవోల కనుగుణంగా సర్దుబాటు చేయాలని , మోడల్ ప్రాథమిక పాఠశాల లలో 121 రోలు ఉన్న పాఠశాలలకు ఐదు మంది పోస్టులను ఇవ్వాలని, జూన్ 30వ తేదీ రోల్ ఆధారంగా సర్దుబాటు చేయాలని, 12వ పిఆర్సి కమిటీ వెంటనే నియమించాలని, ఐ ఆర్ 29 శాతం ప్రకటించాలని, 2022 నుంచి రావలసిన ఈ ఎల్ సి బకాయిలు వెంటనే చెల్లించాలని, మనబడి మన భవిష్యత్తు లో భాగంగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు దావీదు , సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యెహోషువ,
జిల్లా కార్యదర్శులు తిమ్మన్న,గాదిలింగ, గుమ్మల బాబు, సురేష్ బాబు, సీనియర్ నాయకులు నాగమణి మేడం, ఎల్లప్ప, రాఘవేంద్ర ,ఆడిట్ కమిటీ కన్వీనర్ రామాంజనేయులు, తదితర ముఖ్య నాయకులందరూ హాజరు కావడం జరిగింది.

# రైతులకు రూ 2లక్షల రుణమాఫీ చేయాలి .

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.

రుద్రవరం.,(కింగ్ )



రైతులు కౌలు రైతుల పరిష్కారం కోసం ఈనెల 30వ తేదీ జరిగే మహాధర్నాలో రైతులు స్వచ్ఛందంగా పాల్గొని చలోవిజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. శుక్రవారం రైతు సంఘం నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే భాస్కర్ రుద్రవరం మండలం కార్యదర్శి బాల నరసింహుడు మాట్లాడుతూ గత రెండేళ్లుగా మన రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది ఎన్నికల ముందు కూటమినేతలు గుప్పించిన వాగ్దానాలు గాలి మేడలు అయ్యాయి. క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలను తీర్చడానికి ఎలాంటి చర్యలు ఈ ప్రభుత్వాలు చేపట్టడం లేదు. మాది రైతు ప్రభుత్వం రైతు సంక్షేమం అందిస్తున్నామంటూ ప్రచార మాధ్యమాల్లో కోట్లాది రూపాయలతో దొంగ ప్రచారాలు చేసుకోవడం తప్ప రైతులను ఆదుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వాలు ఉండడం లేదు. పంటలకు కనీసం మద్దతు ధర దక్కడం లేదు .సిండికేట్ మార్కెట్ మాయాజాలంలో చిక్కుకొని రైతులు చాలా నష్టపోతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు .కౌలు రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కాబట్టి రైతు సంఘం గా మేము చేస్తున్న డిమాండ్ ఏమంటే రైతులకు తక్షణమే రూ2లక్షల రుణమాఫీ ప్రకటించాలి పండిన పంటలకు మద్దతు ధరలు కల్పించాలి. సాగు ఖర్చులు తగ్గేందుకు పెట్రోల్ డీజిల్ వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు తగ్గించాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలి .కౌలు రైతులకు ఎలాంటి హామీ లేకుండా ఆర్బీఐ నిబంధన ప్రకారం ర2 లక్షల వరకు పంట రుణాలు మంజూరు చేయాలి . పంటల బీమా ఇన్పుట్ సబ్సిడీ ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలి. మొక్కజొన్న రైతులకు రైతుల దగ్గర పంట ఉన్నప్పుడే సకాలంలో పంట కొనుగోలు ఏర్పాటు చేసి మద్దతు ప్రకారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి .ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు 7 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా తక్షణమే చెల్లించాలి. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలి .తెలుగు గంగా కెనాల్ కింద పంట కాలువల నిర్మాణం చేపట్టాలి ధరల స్థిరీకరణ ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరలు ప్రకారం రైతుల పంటను కొనుగోలు చేయాలి. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలపై సమరభేరి మోగించేందుకు జూన్ 30న విజయవాడ ధర్నా చౌక్ వద్దకు వేలాదిగా రైతులు కౌలు రైతులు తరలివచ్చి జూన్ 30న విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నాలో రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్న రైతులు ఇప్పటికైనా మేల్కొని ప్రశ్నించకపోతే రైతు కనీసం ఒక్క ఎకరం పండించడానికి కూడా ఎరువులు తెచ్చుకోలేని పరిస్థితి ఇప్పటి పాలక ప్రభుత్వాలు కల్పిస్తా ఉన్నాయి. కాబట్టి రైతు లోకమా మేలుకో మీ హక్కులకై పోరాడు పాలకుల కళ్ళు తెరిపించడానికి మన హక్కులను సాధించుకోవడానికి తరలిరండి జూన్ 30న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.
ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల రైతు సంఘం అధ్యక్షులుమిట్టపల్లె నరసింహులు పెద్ద కమ్మలూరు శాఖ కార్యదర్శి ఏ నాగ నరసింహుడు రుద్రవరం రైతు సంఘం కార్యదర్శి కరీముల్లా రైతులు పుల్లయ్య వెంకటేశ్వర్లు సత్యనారాయణ రామాంజనేయులు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా కోసం పోరాటం ఆగదు

## ఫోటో: జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ కమిషన్ కు పంపిన కదిరికోట ఆదెన్న రూపొందించిన 120 పేజీల మెమోరాండం పుస్తకం ను విడుదల చేసిన దళిత నేతలు



ఎమ్మిగనూరు ,(కింగ్ )

క్రైస్తవ మతం మార్చుకున్న దళితులకు ఎస్సీ హోదా కొనసాగించాలని కోరుతూ గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం కొనసాగిస్తామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగలు పేర్కొన్నారు. శుక్ర వారం ఎమ్మిగనూరు నియోజకవర్గం దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా పోరాట సంఘం (దళిత సంఘాలు జేఏసి) ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న స్వయంగా తన రచనలో రూపొందించిన 120 పేజీల మెమోరాండం పుస్తకం"ను యం.బి.యెరూష లేం చర్చి పాస్టర్ రెవరెండ్ జయరాజు బండెల గారి చేతుల మీదుగా ఆవిష్కరించి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియమించిన దళిత క్రైస్తవ,ముస్లింలకు ఎస్సీ హోదా పరిశీలన, జాతీయ కమిషన్ చైర్మన్, మాజీ భారత న్యాయమూర్తి, జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ గారికి సమర్పించిన 120 పేజీల మెమరాండంలో అనేక విషయాలను ప్రస్తావించినట్లు వారు తెలిపారు. దళితులు మతం మారిన కులం పోవడం లేదు,దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లకు ఎందుకు ఇవ్వాలి?,మత స్వేచ్ఛ పై రాజ్యాంగం కల్పించిన హక్కులు, 42వ రాజ్యాంగ సవరణ, ఎస్సీ హోదా సవరణలు, ఎస్సీ హోదా కోసం కేంద్ర ప్రభుత్వంనకు సమర్పించిన వివిధ జాతీయ కమిషన్ సిఫార్సులు, క్రైస్తవ మతంలో అగ్రకులాల ఆధిపత్యం,ఈబీసీ కోటా రిజర్వేషన్లు,ఎస్సీ హోదా పై చట్ట సవరణ చేస్తే తప్పేంటి?, ఎస్సీ హోదా కోసం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ 3సార్లు చేసిన తీర్మానాలు వంటి అంశాలను ఊటంకిస్తూ... వివరణాత్మకంగా ఆధారాలతో కూడిన పత్రములను జతపరిచి సమర్పించామన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని,దళితుల మత స్వాతంత్ర హక్కును హరించి వేస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని,దళితులకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు పరచాలని,రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్స్ 14,15,25 లను పటిష్టంగా అమలు చేయాలని,1955 జస్టిస్ కాకా కాలెల్కర్ కమిషన్,2007 జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలను అమలు చేయాలని,చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్ కేసు పై 2026 మార్చి 24న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని, క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలుగానే కొనసాగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, జస్టిస్ కె. జి.బాలకృష్ణన్ కమిషన్ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ జరిపి దళిత క్రైస్తవులకు సానుకూలంగా సిఫార్సులు చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరేకంటి భాస్కర్,ఆంధ్ర ప్రదేశ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కోరిశెట్టి మాల మధు బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్ళి మహాదేవ్ మాదిగ, టిడిపి ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు హాలహర్వి దావీదు, ఎమ్మిగనూరు తాలుకా పాస్టర్లు అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యోహాను, రిటైర్డ్ యల్.ఐ.సి.ఏ.వో.పరిగెల భాస్కర్, ఏపి ఎన్జీజిజీవోస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యం. సురేష్ వర ప్రసాద్, ఉపాధ్యాయులు అంపయ్య, మద్రి నాగరాజు,మద్రి జోసెఫ్, సి. బెలగల్ రాజు, కోటేకల్ నరసప్ప,నందవరం నరసన్న, పంచాయతీ సెక్రటరీ గుడికల్ రత్నం,సీనియర్ దళిత నాయకులు గుడికల్ స్వామి దాసు, హాలహర్వి మాజీ సర్పంచ్ దాసు,తిమ్మాపురం ఆనంద్,కెవిపియస్ నాయకులు కలుగొట్ల మాల రాజా రమేష్, సోగనూరు సప్పోగు తిమ్మన్న,రాముడు, సుమాల అంతోని,సుమాల రాజు, గుంటెప్ప,మాల ఆనంద్, మాల రంగన్న,రాము,ఎస్సీ కాలనీ టిడిపి నాయకులు కదిరికోట శాంతిరాజు,టైలర్ శాంతి రాజు, కలుగొట్ల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.